# జనపదం
J A N A P A D H A M

హైదరాబాద్ | శనివారం 28 సెప్టెంబర్ 2024 | సంచిక: 1 సంపుటి: 111

తెలుగు దినపత్రిక


## రిలయన్స్ భారీ విరాళం..



వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిధికి రిలయన్స్ ఫౌండేషన్ 20 కోట్ల రూపాయల భారీ విరాళం అందించింది. చైర్‌పర్సన్ నీతా ఎం. అంబానీ తరపున ఫౌండేషన్ ప్రతినిధులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి ఆ మేరకు చెక్కును అందజేశారు. వరద బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వానికి అండగా నిలిచినందుకు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రిలయన్స్ ఫౌండేషన్‌ను అభినందించారు.

- జనపదం, హైదరాబాద్ సిటీ



# నాశనగాలం..?



## హైడ్రాకు సవాళ్లు...

- బృందానికి కొనసాగుతున్న నిరసన సెగలు
- మూసీ సర్వేపై స్థానికుల ఆగ్రహం
- హైడ్రా అధికారుల ఘెరావ్.. ఒకరి ఆత్మహత్యాయత్నం
- కూల్చివేతలపై స్టే విధించాలంటూ హైకోర్టును ఆశ్రయిస్తున్న బాధితులు
- పది రోజుల్లో 280 పిటిషన్లు దాఖలు

4

## రేవంత్ సర్కార్ పై దుమ్మెత్తిపోస్తున్న జనం..

పెద్దోళ్లను వదిలి.. పేదలపై ప్రతాపమని మండిపాటు..
దూకుడుకు తట్టుకోలేక ఆగుతున్న గుండెలు..
ఇల్లు కూలుస్తారనే కంగారుతో మహిళా ఆత్మహత్య..
ఎక్కడికక్కడ నిరసనలు., రాస్తారోకోలు..., బైఠాయింపులు..
మూసీ పరివాహమంతా ఉద్రిక్త వాతావరణం..
పలుచోట్ల చేతులెత్తేసిన పోలీసులు..
రంగనాథ్ కు హైకోర్టు మొట్టికాయలు..
హైడ్రాతో సర్కార్ కు అపఖ్యాతి..

**"ఏం నాశనగాలానికి ఇదంతా చేస్తున్నావ్. మేమేం పాపం చేశాం. బుక్కెడు తినికూడా తృప్తిగా పండనియ్యవా..? నువ్వేదో పొడుస్తావని ఓట్లేస్తే., మా కొంపలే కూల్చి రోడ్డున పడేస్తున్నావ్ కదా..? నీ పాపం ఊరికే పోదు., మట్టికొట్టుకు పోతావ్., మమ్మల్ని కలకల అనిపిస్తున్న నువ్వు మాకన్నా పదింతల కుళ్లికుళ్లి పోతావ్. నీ సర్కార్ మాయిల్లమే కూల్తది. ఏ ముఖ్యమంత్రి చెయ్యని పని చేస్తానని విర్రవీగుతున్నవేమో. నీ అంత లుచ్చాపని మరెవ్వరు చెయ్యరు. నువ్వో ముఖ్యమంత్రివి., నీదో సర్కార్.. నాశనమై పోతవ్.." అని జనం రేవంత్ తీరుపై మండిపడుతున్నారు. హైడ్రా అంటూ డ్రామాలాడుతున్న రాష్ట్ర ప్రభుత్వ వైఖరిపై తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు. పిల్లాపాపలతో, ముల్లెమూటలతో రోడ్డుమీద కూర్చుండబెడుతున్న దారుణాలపై శాపనార్థాలు పెడుతున్నారు.**

**జనపదం, బ్యూరో**

రేవంత్ రెడ్డి సర్కార్ పై జనం దుమ్మెత్తిపోస్తున్నారు. పేదోళ్లను పట్టించుకుంటూ, పెద్దోళ్లను వదులుతున్న తీరుపై తీవ్ర ఆగ్రహంతో రగిలిపోతున్నారు. బీదవాడికి కాస్తోకూస్తో మంచి చేయాల్సింది పోయి పూర్తిగా బట్టలతో రోడ్డుపై నిలబెతున్న తీరును ఎండగడుతున్నారు. హైడ్రా పేరుతో తమను ఎటు కాని వారిగా చేస్తున్నారని, పైసాపైసా పోగేసి కట్టుకున్న ఇండ్లను కనికరం లేకుండా కూల్చుతూ బిచ్చగాళ్ల మాదిరిగా చేస్తున్నాడని ఆవేదన వెలిబుచ్చుతున్నారు. ఎక్కడికక్కడ నిరసనలు., రాస్తారోకోలు.., బైఠాయింపులు.. హైడ్రా బాధితుల ధర్నా ఉద్రిక్తతగా మారింది. తమకు న్యాయం చేయాలని లంగర్ హౌస్ ఠాణా పరిధిలో రింగ్ రోడ్డుపై డిఫెన్స్ కాలనీ వాసులు బైఠాయించారు. ఈ క్రమంలో కిలో మీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. తమకు అన్యాయం చేస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. ఎంత నచ్చజెప్పినా వినకుండా రోడ్డపైనే బాధితులు బైఠాయించారు.

**మూసీ పరివాహమంతా ఉద్రిక్త వాతావరణం..**

హైదరాబాద్ పాతబస్తీ బహదూర్పురా నియోజకవర్గం పరిధిలోని కిషన్ బాగ్,అసద్ బాబానగర్, నంది ముసలైగూడ మూసీ రివర్ బెడ్ పరిధిలో నివసిస్తున్న సుమారు 387 కుటుంబాలు తమ ప్రాంతాల నుంచి ర్యాలీగా వచ్చి బహదూర్పురా తహసీల్దార్ కార్యాలయం ......(తరువాయి 2లో)



## మాది కన్ స్ట్రక్షన్.. మీది డిస్ట్రక్షన్..

- మేము నిర్మిస్తే.. మీరు కూల్చేస్తున్నారు..
- వికాసం.. మాది.. విధ్వంసం మీది..
- రేవంత్ సర్కార్ పై ఎక్స్ వేదికగా ధ్వజమెత్తిన కేటీఆర్

2



# దసరా తర్వాత దండోరే..

## గుండెల్లో నిద్రపోవుడే..

**సంపూర్ణంగా రుణమాఫీ చేయాల్సిందే..**
**లేనిపక్షంలో రేవంత్ రెడ్డి గుండెల్లో నిద్ర పోతా..**
**రైతులతో సచివాలయం ముట్టడి**
**ఎనుముల రేవంత్ రెడ్డి కాదు ఎగవేతల రేవంత్ రెడ్డి**
**రైతులను కేసీఆర్ కడుపులో పెట్టుకున్నడు**
**మాజీ మంత్రి హరీశ్ రావు**

**జనపదం, సిద్దిపేట**

దసరా పండుగలోపు అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలని మాజీ మంత్రి హరీష్ రావు ప్రభుత్వానికి డెడ్‌లైన్ ఇచ్చారు. సిద్దిపేట జిల్లా నంగునూరులో రుణమాఫీ కోసం అన్నదాతలు చేపట్టిన దీక్షలో పాల్గొన్న హరీష్ రావు సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన రైతులకు రుణమాఫీ చేసే వరకు సీఎం రేవంత్‌రెడ్డిని నిద్రపోనివ్వనన్నారు. బీఆర్ఎస్ రైతుల పక్షాన నిలబడి పోరాటం చేస్తుందన్నారు. దసరా లోపు రుణమాఫీ చేయకుంటే రాష్ట్ర వ్యాప్తంగా రైతులతో కలిసి సచివాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని ప్రభుత్వం పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. రైతు రుణమాఫీ పేరుతో అన్నదాతలకు మాయ మాటలు చెప్పారని మండిపడ్డారు. "దసరా పండుగ వరకు డెడ్ లైన్ పెడుతున్నాం. రాష్ట్రంలో అర్హులైన రైతులందరికీ సంపూర్ణంగా రూ.2 లక్షల రుణమాఫీ చేయకపోతే రైతులతో సచివాలయం ముట్టడిస్తాం" అని మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే ......(తరువాయి 2లో)

# పొంగులేటికి పొగ..

మొన్న **ఐటీ..** నేడు **ఈడీ..**



- మహారాష్ట్ర, హర్యానా ఎన్నికలకు భారీగా ఫండింగ్..?
- జూబ్లీహిల్స్, హిమాయత్ సాగర్ లో పెద్దఎత్తున డబ్బులు..?
- కాంగ్రెస్ లో కలకలం
- 16 టీమ్ లుగా.. 15 చోట్ల ఈడీ సోదాలు..
- ఇద్దరు మంత్రులే టార్గెట్..!
- అద్దంకి, టీపీసీసీ ఖండన..

4

**నిప్పు లేనిదే పొగరాదు. మరి పొగబెడుతున్నారంటే నిప్పు ఎక్కడో అంటించినట్టే కదా. అదే ఆ అంటించింది ఎవరు.? మరెవరి ప్రయోజనాల కోసం చేశారు., చేస్తున్నారు. బీజేపీ వ్యూహంలో బలయ్యేది ఎవరు., బలపడేది ఎవరు.? మొత్తంగా మొన్నటి ఐటీ దాడులు., నిన్నటి ఈడీ తనిఖీలు. ఏం రుజువులు చేయబోతున్నాయి. పొంగులేటి ఇంట్లో కట్టలుకట్టలు డబ్బులు ఎక్కడ నుంచి వస్తున్నాయి.., ఎటు వెళ్తున్నాయి. తేలాల్సినవి ఎన్నో., తెలియాల్సినవి మరెన్నో. మొత్తం 16 టీమ్ లు 15 చోట్ల ఏకకాలంలో దాడులు చేయడం చూస్తుంటే అంతా పకడ్బందీగానే చేస్తున్నట్టుగా అనిపిస్తున్నది. మంత్రి పొంగులేటి ఇరుక్కపోయిన ఈ సందర్భంతో కాంగ్రెస్ లో కలకలం రేపుతుండగా, షరామామూలుగా ఆ పార్టీ నేతలు, టీపీసీసీ ఖండనలు చేయడం పరిపాటిగానే చెప్పాల్సిన విషయం.**



## రేవంత్ పతనం తప్పదు..

- పేదల కన్నీళ్లతో ఆడుకుంటున్నారు
- హైడ్రా పేరుతో ఆగం చేస్తున్నారు..
- న్యాయం కోసం అవసరమైతే కోర్టుకు వెళ్తాం
- ఎంపీ ఈటల రాజేందర్
- కాంగ్రెస్ సర్కార్ కు ఘాటుగా వార్నింగ్..

2

హైడ్రా టెన్షన్..



## మహిళ ఆత్మహత్య...

కూకట్ పల్లిలో విషాదం..



## రంగనాథ్ .. కోర్టుకు రండి..

- హైడ్రా కమిషనర్ కు హైకోర్టు మరోసారి మొట్టికాయ
- కోర్టులో పెండింగ్‌లో ఉన్న భవనాన్ని ఎలా కూలుస్తారని ఆగ్రహం
- అక్టోబర్ 1న విచారణకు హాజరుకావాలని ఆదేశం

2



## భట్టి ఇంట్లో చోరీ..

- డిప్యూటీ సీఎం విదేశీ పర్యటనలో ఉండగా ఘటన..
- విలువైన ఆభరణాలు, వస్తువుల అపహరణ..
- ఖరగ్‌పూర్‌లో ఇద్దరు దొంగల అరెస్ట్


4

## కుట్ర చేశారు..

- నా ఎదుగుదలను ఓర్వలేకే ఇరికించారు..
- పోలీసుల విచారణలో జానీ మాస్టర్

3

# చెప్పిందే.. చేశాం



- కాళేశ్వరం కమిషన్ ఎదుట కార్పొరేషన్ ఎండీ హరిరామ్
- అప్పటి సీఎస్ జోషి, ఈఎన్సీ మురళీధర్ పేర్ల ప్రస్తావన
- గేట్ల నిర్వహణ లోపమే కొంప ముంచింది
- ఉన్నతస్థాయి కమిటీ మినట్స్ ను చీఫ్ ఇంజినీర్ ఫాలో కాలేదు
- తీసుకున్న రుణాల్లో రూ.64 వేల కోట్లు బిల్లుల చెల్లింపు
- మరికొన్ని ప్రశ్నలకు డాక్యుమెంట్లు ఇస్తామన్న ఎండీ

**జనపదం, హైదరాబాద్ బ్యూరో:**

కాళేశ్వరం ప్రాజెక్టులోని అంతర్భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టు నిర్మాణాల్లో జరిగిన అవినీతిని నిగ్గు తేల్చేందుకు జటిస్ పీసీ ఘోష్ కమిషన్ వడివడిగా అడుగులేస్తోంది. ఈ ఏడాది మార్చిలోవిచారణ ప్రారంభించిన కమిషన్ ఇప్పటికే మాజీ ఈఎన్సీ సహా ఏడుగురు సీఈ స్థాయి ఇంజినీర్లను ఆరా తీసింది. తాజాగా తుది విచారణ పూర్తి చేసిన ప్రభుత్వానికి నివేదిక ఇచ్చేందుకు సిద్ధమవుతున్నది. ఈ మేరకు చివరి అంకానికి చేరుకున్న దర్యాప్తును వేగంగా చేసింది. ఈ క్రమంలో శుక్రవారం గజ్వేల్ ఈఎన్సీ, కాళేశ్వరం కార్పొరేషన్ ఎండీ హరిరామ్‌ను విచారించింది. కమిషనర్ ....(తరువాయి 4లో)



## మూసీ ప్రక్షాళన అత్యవసరం..

- ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది..
- సుందరీకరణతో పర్యాటకం అభివృద్ధి..
- చారిత్రక కట్టడాలను కాపాడుకోవాలి..
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- సీఐఐ తో రాష్ట్ర పర్యాటక శాఖ పలు ఒప్పందాలు..

4

## సీతారామ త్వరగా పూర్తి చేయాలి

2

టెండర్ల ప్రక్రియను వెంటనే జరపాలి
భూసేకరణ అంశంలో అలసత్వం వొద్దు

అధికారులను ఆదేశించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

# రంగనాథ్.. కోర్టుకు రండి..

- హైడ్రా కమిషనర్ కు హైకోర్టు మరోసారి మొట్టికాయ
- కోర్టులో పెండింగ్‌లో ఉన్న భవనాన్ని ఎలా కూలుస్తారని ఆగ్రహం
- అక్టోబర్ 1న విచారణకు హాజరుకావాలని ఆదేశం



**జనపదం, బ్యూరో:** మా ఆదేశాలు పట్టించుకోకుండా, మీ పని మీరు చేసుకుంటూ పోతుం టే ఏమనుకోవాలి.? ఆదేశాలు పట్టవా..? ఏమవుతుందిలే అని పొగరా..? ప్రతి పనికి ఓ ప్రొసీజర్, వ్యవస్థలో ఓ పద్ధతి, విధానం ఉంటాయనే సోయి కూడా లేకుండా ఇష్టారీతిగా నడుచుకుంటే ఎలా అర్థం చేసుకోవాలి.? ఇది హైకోర్టు హైడ్రా కమిషనర్ కు వేసిన మొట్టికాయలు. దూకుడుకు ఓ స్థాయి ఉంటుందని, తెగింపునకు ఓ సమయం ఉంటుందని, ఎలాపడితే అలా, ఎటుపడితే అటూ అడ్డూ అదుపు లేకుండా చెలరేగిపోతే తీవ్ర పరిణామాలుంటాయనే స్థాయిలో హెచ్చరికలు జారీ చేసింది. కోర్టు కేసులో ఉన్న భవనాన్ని కూల్చేసిన ఘటనపై తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. కోర్టు కేసులో ఉన్న అమీన్ పూర్ లోని ఓ భవనాన్ని నేలమట్టం చేసిన హైడ్రా తీరుపై హైకోర్టు మండిపడింది. కోర్టులో పెండింగ్‌లో ఉన్న భవనాన్ని ఎలా కూలుస్తారని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ను ప్రశ్నించిన న్యాయస్థానం అక్టోబర్ ఒకటో తేదీన ఉదయం 10 :30 గంటలకు విచారణకు హాజరు కావాలని ఆదేశాలు జారీ చేసింది.

# సోమశిల, నిర్మల్‌కు అవార్డులు

- 'స్పిరిచ్యువల్ - వెల్నెస్' కేటగిరీలో సోమశిల
- 'క్రాఫ్ట్స్' కేటగిరీలో నిర్మల్‌కు అవార్డు
- హర్షం వ్యక్తం చేసిన మంత్రి జూపల్లి కృష్ణారావు



**జనపదం, ఢిల్లీ:** రాష్ట్రంలోని రెండు పర్యాటక గ్రామాలకు జాతీయ ఉత్తమ గ్రామీణ పర్యాటక కేంద్రాలుగా అవార్డులు దక్కాయి. 2024 సంవత్సరానికి కేంద్ర పర్యాటక శాఖ 8 కేటగిరీల్లో నిర్వహించిన పోటీలలో ఉత్తమ పర్యాటక గ్రామం"క్రాఫ్ట్స్" కేటగిరీలో నిర్మల్ జిల్లా నిర్మల్, "స్పిరిచ్యువల్ – వెల్నెస్" కేటగిరీలో నాగర్ కర్నూల్ జిల్లా సోమశిల గ్రామాలు ఎంపిక అయినట్లు తెలంగాణ సమాచార కేంద్రం, న్యూఢిల్లీ పౌర సంబంధాల అధికారి శుక్రవారం ఒక ప్రకటన లో పేర్కొంది. శుక్రవారం ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ అధ్యక్షతన ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ లో భారత ఉపరాష్ట్రపతి జగ్దీప్ ధన్కడ్ ముఖ్య అతిథిగా హాజరై అవార్డుల ప్రదానోత్సవం చేశారు. నిర్మల్ జిల్లా నుండి అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్,నిర్మల్ టాయ్స్,ఆర్ట్స్ సొసైటీ అధ్యక్షుడు ఎస్.పెంటయ్య, నాగర్ కర్నూల్ జిల్లా నుండి జిల్లా పర్యాటక శాఖ అధికారి టి.నర్సింహా అవార్డులను అందుకున్నారు. మంత్రి జూపల్లి కృషి వలన సోమశిల టూరిజం అభివృద్ధి జరిగిందని, అందుకే అవార్డు దక్కిందని కల్వరాల నరసింహ తెలిపారు. సోమశిల, నిర్మల్ కు జాతీయ ఉత్తమ గ్రామీణ పర్యాటక కేంద్రాలుగా అవార్డులు దక్కడంపై పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు హర్షం వ్యక్తం చేశారు. ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన నిర్మల్ కొయ్య బొమ్మలకు, పేయింటింగ్స్ కు, తన సొంత నియోజకవర్గమైన కొల్లాపూర్ లోని సోమశిలకు జాతీయ స్థాయిలో గుర్తింపు రావడం అభినందనీయమని తెలిపారు. ఈ సందర్భంగా నిర్మల్ వాసులకు, సోమశిల గ్రామస్థులకు, కళాకారులకు, పర్యాటక శాఖ అధికారులు, సిబ్బందికి మంత్రి జూపల్లి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో టూరిస్ట్ డెస్టినేషన్‌గా తెలంగాణ పర్యాటక రంగాన్ని తీర్చిదిద్దుతామని ఈ సందర్భంగా తెలిపారు. రానున్న రోజుల్లో పర్యాటకాన్ని మరింత అభివృద్ధి చేసే దిశగా కృషి చేస్తామని వెల్లడించారు.

# నాశనగాలం..?



**(మొదటిపేజీ తరువాయి)** వద్దకు చేరుకుని నిరసన తెలిపా రు. తమ ఇళ్లను కూల్చవద్దని డిమాండ్ చేశారు. తమకు వేరే చోట ప్రభుత్వం ఇచ్చే డబుల్ బెడ్రూం ఇళ్లు అవసరం లేదని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. పలువురు స్థానికులు వారికి మద్దతుగా రావడంతో నిరసనకారులతో ఆ ప్రాంతం కిక్కిరిసింది. కాగా రెవెన్యూ అధికారులు సర్వే చేసి మూసీ రివర్ బెడ్లోకి వస్తున్న ఇ ళ్లలో ఉన్న వారి వివరాలు సేకరించి మార్కింగ్ చేసి బాధితులకు డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇస్తామని హామీ ఇచ్చారు.

## హైడ్రా.. గో బ్యాక్

హైడ్రా అధికారుల సర్వే ఉద్రిక్తతకు దారి తీస్తోంది. ఎక్కడికక్కడ అధికారులను బాధితులు అడ్డుకుంటున్నారు. హైడ్రా బాధితుల కోసం కొత్తపేటలో బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ ధర్నాకు దిగారు. ఈటల చేపట్టిన ధర్నాకు బాధితులు భారీగా తరలివచ్చారు. మరోవైపు 5 బృందాలుగా విడిపోయి అధికారులు సర్వే చేస్తున్నారు. ముసారంబాగ్, సత్యనగర్, వినాయక్‌నగర్, వీవీనగర్, భవానీనగర్, నాగోల్ వైపు గూగుల్ మ్యాప్ ఆధారంగా ఇళ్లకు మార్కింగ్ చేస్తున్నారు. బిల్డింగ్ ఉన్న వాళ్లకు డబుల్ బెడ్రూం కేటాయిస్తామని ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన సంగతి తెలిసిందే. మొత్తం 30 ఇళ్లకు మార్కింగ్ చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు 8 ఇళ్లకు మార్కింగ్ పూర్తి చేశారు.

## కూకట్‌పల్లిలో మహిళా ఆత్మహత్య...

హైడ్రా దూకుడు తట్టుకోలేక పేద గుండెలు ఆగుతున్నాయి. పలువురు మనస్తాపంతో తీవ్ర అనారోగ్యాల బారిన పడుతూ మంచానికే పరిమితం అవుతున్నారు. బీదవారికి మానసికంగా ధైర్యం కల్పించాల్సిన సర్కార్ ఉన్న ఇండ్లను కాస్త కూల్చుతుండడంతో ఏమీ చేయలేక, ఎవరికి చెప్పుకోలేక మనస్తాపంతో ఆత్మహత్యాయత్నాలకు పాల్పడుతున్నారు. ఈ క్రమంలోనే శుక్రవారం రాత్రి కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో హైడ్రా హడల్ కి మహిళ ఆత్మహత్య చేసుకుంది. కూకట్ పల్లి యాదవ బస్తీలో గుర్రంపల్లి బుచ్చమ్మ అనే మహిళ ఉరేసుకొని బలవన్మరణానికి పాల్పడినట్టు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. గుర్రంపల్లి శివయ్య బుచ్చమ్మ దంపతులకు ముగ్గురు కూతుర్లు. ముగ్గురు బిడ్డలకు పెళ్ళిలకు కట్నంగా ముగ్గురికి ఇండ్లు కట్నంగా ఇచ్చారు. కూల్చివేతల్లో భాగంగా ఇండ్లు ఖాళీ చేయాలని హైడ్రా అధికారులు హెచ్చరించడంతో బిడ్డలకు ఇచ్చిన ఇండ్లు కూలిపోతాయనే మనస్తాపంతో బుచ్చమ్మ ఉరేసుకొని చనిపోయింది.

# మాది కన్ స్ట్రక్షన్.. మీది డిస్ట్రక్షన్..

### మేము నిర్మిస్తే.. మీరు కూల్చేస్తున్నారు..

### వికాసం.. మాది.. విధ్వంసం మీది..

### రేవంత్ సర్కార్ పై ఎక్స్ వేదికగా ధ్వజమెత్తిన కేటీఆర్



**జనపదం, హైదరాబాద్ సిటీ:** "బీఆర్ఎస్ హయాంలో ఇళ్లను నిర్మిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని కూల్చివేస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. కేసీఆర్ పాలన నిర్మాణం దిశగా సాగితే, రేవంత్ పాలన విధ్వంసం దిశగా సాగుతోందని మండిపడ్డారు. లక్షల నిర్మాణాలు మావి – లక్షల కూల్చివేతలు మీవి...". అంటూ రేవంత్ సర్కార్ పై ఎక్స్ వేదికగా ఆయన తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మూసీ నది సాక్షిగా మహానగరంలో కేసీఆర్ లక్ష డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించామన్నారు. కాంగ్రెస్ విష ప్రచారాలు అబద్ధాలు అనడానికి మరో సాక్షం ఇదేనని అన్నారు. కేసీఆర్ హయాంలో అసలు ఇళ్లే కట్టలేదన్నారు. ప్రజలను మభ్యపెట్టాం అన్నారన్నారు. మరి లక్ష ఇండ్లు రాత్రికి రాత్రికి ఎక్కడ నుండి పుట్టుకొచ్చాయని ప్రశ్నించారు. రేవంత్ జూటా మాటలు, కుట్రల కు, మీ దిమాక్ తక్కువ పనుల డ్యామేజ్ కంట్రోల్ కు కేసీఆర్ నిర్మాణాలే దిక్కయ్యాయన్నారు. కేసీఆర్ లక్ష డబుల్ నిర్మాణాలు నిజం–కేటాయింపులు నిజం మీ నాలుకలు తాటి మట్టాలు కాకుంటే ఇంకోసారి అబద్దా లు మాట్లాడకండి అని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

# పోయేకాలం వచ్చింది..

- పేదల ఉసురు పోసుకుంటూ నాశనమే..
- నిజాం సర్కార్ కంటే దుర్మార్గుడయ్యాడు..
- ఎవరూ ఆందోళన పడొద్దు..
- నేను మీకోసం కొట్లాడుతా..
- ఇందిరా పార్క్ దగ్గర ధర్నాకు కూర్చుంటా
- మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్

**జనపదం, మేడ్చల్:** "రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉసురు పోసుకోవడానికి వచ్చినట్టు కనిపిస్తుంది. నేను ఉన్నంత వరకూ పేదల కోసం మాట్లాడుతా..కొట్లాడుతా. బీజేపీ పార్టీ మీకు అండగా ఉంటుంది. పార్టీ పరంగా ఇందిరా పార్క్ దగ్గర ధర్నా పెడతాం.. మీరు ఆందోళన పడవద్దు" అని బీజేపీ మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. శామీర్ పేటలోని తన నివాసంలోకి వచ్చిన హైడ్రా బాధితులతో ఈటల రాజేందర్ మాట్లాడారు. అనంతరం హైదరాబాద్ లోని మూసీ బెల్ట్ లో హైడ్రా ఇండ్లు కూల్చివేసిన బాధితులను ఎంపీ ఈటల రాజేందర్, బీజేపీ ఎల్పీనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి సహా బీజేపీ నేతల బృందం పరామర్శించింది. అనంతరం బీజేపీ ఎల్పీనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం పేరుమీద దోచుకుంటే, రేవంత్ సర్కార్ మూసీ ప్రక్షాళన పేరు మీద దోచుకుంటుందని ఆరోపించారు. హైడ్రా వారు పేదల ఇండ్లను కూలుస్తున్నారని, మరి ముఖ్యమంత్రి సోదరుడి ఇంటిని ఎందుకు కూల్చలేదని ఆయన ప్రశ్నించారు. పాతబస్తీ నాయకులు కబ్జా చేసి కట్టిన వాటిని ఎందుకు కూల్చడం లేదని నిలదీశారు. మూసీ నది ఒడ్డున ఎఫ్ టీ ఎల్ పరిధి ఉందనే విషయం తెలియక చాలమంది నిరుపేదలు ఇండ్లను నిర్మించుకున్నారని ఆయన తెలిపారు. మూసీ పరివాహక ప్రాంతంలో హైడ్రాతో కూల్చివేతలు ఆపకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని మహేశ్వర్ రెడ్డి హెచ్చరించారు. పోయేకాలం వచ్చింది కాబట్టి పేదలతో పెట్టుకున్నారని మండిపడ్డారు. మూసీనది పరివాహక



ప్రాంతం ఇళ్లు ఇప్పుడే కూలగొట్ట వద్దని, వారికి ప్రత్యామ్నాయం చూపించిన తరువాతే వారిజోలికి రావాలన్నారు. మూసీ నది పక్కన ఉండేవాడు పేదరికంలో ఉండేవాడే ఉంటాడని, ఆ వాసనకు, దోమలకు, ఈగలకు, పిల్లల రోగాలకు జీవచ్చవాల్లా బతికేవాళ్లే మూసీ ఉన్నది పక్కన ఉంటారని, మూసీనే దిక్కు అనే బతుకుతున్న వారిని ఇబ్బంది పెట్టొద్దని సూచించారు. చైతన్యపురి ప్రాంతం వాళ్లు మూసీ నదికి 60 ఫీట్ల హైట్ లో ఉన్న ప్రైవేట్ భూమిలో ఇల్లు కట్టుకొని ఉంటున్నారని, వారికి కూడా నోటీసులు ఇచ్చారని తెలిపారు. ఒకతరం కష్టపడితే ఇప్పుడు ఇల్లు కట్టుకున్నారు. 50 ఏళ్ల తర్వాత ఇప్పుడు వచ్చి కూలగొడత అంటున్నారని, సంజయ్ గాంధీ కూడా ఢిల్లీలో మారుతి కంపెనీ కోసం పేదల ఇళ్లను కూలగొట్టారని, వారి ఉసురు తగిలింది అంటారని చెప్పారు. పేదలతో పెట్టుకున్నవారు, పేదల కళ్లల్లో నీళ్లు చూసేవారికి ఎప్పుడు మంచి జరగదని, పోయేకాలం వచ్చినట్టుంది కాబట్టే ఇలా ప్రవర్తిస్తున్నారని విమర్శించారు.

## కలెక్టర్లకు తెల్వదంటా..

హైదరాబాదులో ఏ కలెక్టర్ తో మాట్లాడిన నోటీసులు వచ్చినయా.. తమకు తెలవదు అంటున్నారని, హైడ్రా కమిషనర్ అయితే నోటీసులు ఇవ్వాల్సిన అవసరం లేదని, ఎవరిదైనా కూలగొట్టే అధికారం ఉంది అంటున్నారని, శనివారం ఆదివారం వస్తున్నారంటే కోర్టుకు పోవద్దు.. జడ్జిల మీద, కోర్టుల మీద, చట్టాల మీద నమ్మకం లేదని ఈటల ఫైర్ అయ్యారు. నిజం సర్కార్ కంటే దుర్మార్గుడు అయిపోయాడని, తెల్లార గట్ల దొంగ రాత్రి వచ్చి ఇబ్బంది పెడుతున్నారని మండిపడ్డారు. హైదరాబాద్ లో రెక్కల కష్టమే నమ్ముకుని బతుకుతూ చిన్నచిన్న ఇల్లు కట్టుకున్న వారికి కాంగ్రెస్ సర్కార్ కంటిమీద కునుకులేకుండా చేస్తోందని ఆరోపించారు. అనేక హామీలు ఇచ్చి వచ్చిన రేవంత్ రెడ్డి అవి ఇవ్వలేదు కానీ పేదల ఇళ్ళను కూలగోడుతున్నారని, ఆనాటి రేవంత్ రెడ్డి మాటలు మల్లొకసారి సెల్ఫోన్లో చూడండని, ఇప్పుడు చేస్తున్న దుర్మార్గపు పనులను చూడాలని సూచించారు. ఓటు వేసిన పాపానికి, అధికారం ఇచ్చిన కర్మానికి ఎంతమంది పేదల ఉసురు పోసుకుంటున్నారని, పేదల కన్నీళ్ళలో కొట్టుకుపోతారన్నారు. మీ ప్రభుత్వం ఇచ్చింది 50 ఏళ్ల కోసం కాదని, ఇంకో నాలుగేళ్లు మాత్రమే మీరు ఉంటారని చెప్పారు. సంవత్సర కాలంలో ఇచ్చిన మాట ఒకటి కూడా నిలబెట్టుకోలేదు పైగా పేదల బతుకులు మట్టి కొడుతున్నాడని మండిపడ్డారు. మూసీనది లక్ష కోట్లు పెట్టి సుందరీకరణ చేస్తా అంటే.. బట్టలేవు గాని బంగారం కొనిస్తా అన్నట్టుంది రేవంత్ రెడ్డి వ్యవహారమంటూ ఎద్దేవా చేశారు.

## కేసీఆర్ కాళేశ్వరం.. రేవంత్ మూసీ

అనంతరం బీజేపీ ఎల్పీనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం పేరుమీద దోచుకుంటే, రేవంత్ సర్కార్ మూసీ ప్రక్షాళన పేరు మీద దోచుకుంటుందని ఆరోపించారు. హైడ్రా అధికారులు పేదల ఇండ్లను కూలుస్తున్నారని, మరి ముఖ్యమంత్రి సోదరుడి ఇంటిని ఎందుకు కూల్చలేదని ఆయన ప్రశ్నించారు. పాతబస్తీ నాయకులు కబ్జా చేసి కట్టిన వాటిని ఎందుకు కూల్చడం లేదని నిలదీశారు. మూసీ నది ఒడ్డున ఎఫ్ టీ ఎల్ పరిధి ఉందనే విషయం తెలియక చాలమంది నిరుపేదలు ఇండ్లను నిర్మించుకున్నారని ఆయన తెలిపారు. మూసీ పరివాహక ప్రాంతంలో హైడ్రాతో కూల్చివేతలు ఆపకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని మహేశ్వర్ రెడ్డి హెచ్చరించారు.

# దసరా తర్వాత దండోరే..





**(మొదటిపేజీ తరువాయి)** హరీశ్ రావు హెచ్చరించారు. ఏదో సామెత అన్నట్టు పాలేవో.. నీళ్లేవో తేలాలంటే కొద్దిగా టైం పడుతదని, కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు రైతులు ఏ విధంగా ఉండే.. కాంగ్రెస్ పాలనలో రైతుల పరిస్థితి ఎలా ఉంది అనేది అందరికీ అర్థమైందన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రి కాకముందు రైతుల పరిస్థితులు అధ్వాన్నంగా ఉండేవని, రైతులకు ఒక్క ఎరువు బస్తా కావాలంటే పొద్దున ఐదు గంటలకు చెప్పులు లైన్లో పెడితే ఒక్క ఎరువు బస్తా దొరికేదని గుర్తు చేశారు. రైతులను ఎరువు బస్తాల కోసం లైన్ల నిలబెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వం అని, కానీ, కేసీఆర్ ప్రతి ఊరికి ఎరువులను లారీల్లో పంపి రైతులకు అందించారన్నారు. కేసీఆర్ పాలనలో 24 గంటలు నిరంతరాయంగా కరెంటు ఇచ్చామని, మళ్ళీ కాంగ్రెస్ పాలనలో కాలిపోయే మోటార్లు, పేలిపోయే ట్రాన్స్ ఫార్మర్లుగా పరిస్థితి మారిందన్నారు.

## రుణమాఫీ చేసేదాకా నిద్రపోనీయను..

రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ జరిగే వరకు తాను నిద్రపోనని, సీఎం రేవంత్ రెడ్డిని నిద్రపోనీయనని మాజీ మంత్రి హరీష్‌రావు సవాల్ చేశారు. రైతుబంధు కేసీఆర్ హయంలో నాట్లకు అందిస్తే, ఈ ప్రభుత్వం పంట కోతకు వచ్చినా రైతుబంధు రాలేదని విమర్శించారు. కాంగ్రెస్ హయంలో దొంగరాత్రి కరెంట్ ఇస్తుంటే.. కేసీఆర్ కడుపు నిండా కరెంట్ ఇచ్చారని అన్నారు. రూ. 2 లక్షల రుణమాఫీతో పాటు రైతులకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కరోనా సమయంలో కూడా రైతుబంధు ఆపలేదని, ఇప్పుడు నిబంధనలు అంటూ కోతలు కొస్తున్నా రైతు బందు రావడం లేదన్నారు, సీఎం రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటుతున్నాయని, ఈ వానాకాలం రూ. 7,500 లేదు.. గతంలో ఇచ్చిన రూ. 5 వేలు లేదన్నారు. రైతుబంధు ఇవ్వకుండా రైతుల్ని అప్పుల పాలు చేస్తున్నారని, కుంటి సాకులు, అబద్ధాలతో కాలం గడుపుతున్నారని, అందుకే ఇప్పుడు రైతులు మళ్లీ కేసీఆర్ను తలుచుకుంటున్నారన్నారు. కేసీఆర్ 11 సార్లు టైంకు రైతు బంధు ఇచ్చాడని, వడ్లు కొంటే మూడు రోజుల్లో పైసలు వేసిండని, రైతు విలువ, రైతు భూమి విలువ పెంచాడన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది.. రైతు విలువ తగ్గింది.. భూమి విలువ తగ్గిందని ఆవేదన వ్యక్తం చేశారు. రుణమాఫీ చేశాం.. ఎడుపన్నావు హరీష్ అంటూ సీఎం రేవంత్ రెడ్డి వెటకారాలు చేశాడని.. ఇదే వేదికపై నుంచి తాను చెప్తున్నానని, రైతులందరికీ రుణమాఫీ చేసేంత వరకు సీఎం గుండెల్లో ఉంటానని, రుణమాఫీ అయ్యేదాకా వెంట పడతా... అంటూ హరీశ్రావు చెప్పారు.



# విద్యార్థుల కోసం తెలంగాణ దర్శిని

### ఫ్రీగా పర్యాటక, చారిత్రక కట్టడాల సందర్శన

### రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం



**జనపదం, సిటీబ్యూరో:** కాంగ్రెస్ సర్కార్ విద్యార్థులు ఎగిరి గంతేసే వార్త వినిపించారు. రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థుల కోసం ప్రత్యేక కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న పర్యాటక ప్రాంతాలను, చారిత్రక కట్టడాలను విద్యార్థులు ఉచితంగా సందర్శించేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఇందు కోసం "తెలంగాణ దర్శిని" అనే కొత్త కార్యక్రమాన్ని తీసుకొస్తున్నట్టు వెల్లడించారు. రాష్ట్రంలోని చారిత్రక కట్టడాలు, పర్యాటక ప్రాంతాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఈ ప్రత్యేక కార్యక్రమం ఉపయోగపడుతుందని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని.. సచివాలయంలో తెలంగాణ పర్యాటక రంగ అభివృద్ధిపై తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ క్రమంలోనే.. రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాల పునరుద్దన గురించి సమీక్షలో చర్చించారు. ముఖ్యంగా హైదరాబాద్ నగరంలోని పలు పురాతన మెట్ల బావుల పునరుద్ధరణకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. పురాతన కట్టడాలు కాపాడడమే లక్ష్యంగా సీఐఐతో రాష్ట్ర పర్యాటక శాఖ ఒప్పందం కూడా కుదుర్చుకుంది. ఈ క్రమంలో.. పురాతన బావులను దత్తత తీసుకునేందుకు పలువురు పారిశ్రామికవేత్తలు, ప్రభుత్వ రంగ సంస్థలు ముందుకొచ్చాయి. ఇకపై పురాతన బావులను ప్రక్షాళన చేసి పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టనున్నారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డికి వారికి ఒప్పంద పత్రాలు అందజేశారు.

# సీతారామ ప్రాజెక్ట్ ప్రాజెక్ట్ పూర్తి చేయాలి

- భూసేకరణ అంశంలో అలసత్వం వొద్దు
- అనుమతుల విషయాల్లో సమన్వయం చేసుకోవాలి
- పాలనాపరమైన అనుమతుల్లో వేగం పెంచాలి
- అధికారులను ఆదేశించిన మంత్రి ఉత్తమ్



**జనపదం, ఖమ్మం:** ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని సీతారామ ప్రాజెక్ట్ ను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత శాఖ అధికారులను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గత నెల 15న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఈ ప్రాజెక్ట్ కు చెందిన పంప్ హౌజ్‌లను ప్రారంభించిన నేపథ్యంలో ఇందుకు సంబంధించిన టన్నెల్, కాలువల నిర్మాణాల పనుల పురోగతిపై శుక్రవారం ఎర్రమంజిల్ కాలనీలోని జలసౌధ లో సహచర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి నీటిపారుదల శాఖాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. భూసేకరణ అంశంపై అలసత్వం చేయవద్దని సూచించారు. అందుకు పాలనాపరమైన అనుమతులలో జాప్యం లేకుండా చూసుకోవాలన్నారు. ప్రాజెక్ట్ కు అవసరమైన టెక్నికల్ అనుమతుల విషయాల్లో అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. టెండర్ల ప్రక్రియ ను పూర్తి చేసేందుకు సత్వరమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారం నిర్ణీత గడువు లోపు ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ నీటిపారుదల శాఖ సలహాదారుడు ఆదిత్యా దాస్ నాథ్, ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా , ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, ఈఎన్ సీ లు అనిల్ కుమార్, నాగేందర్ రావుతో పాటు ప్రాజెక్ట్ సీఈ శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం జిల్లా సీఈ విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# కన్నడలో ఉర్దూ లొల్లి..

- చిక్కుల్లో కన్నడ సీఎం సిద్ధరామయ్య
- సర్కార్ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్న బీజేపీ



**జనపదం, బ్యూరో:** కర్ణాటకలో ప్రస్తుతం ముడా స్కామ్ సంచలనం రేపుతున్న సంగతి తెలిసిందే. తాజాగా మరో అంశం వివాదస్పదమవుతోంది. సిద్ధరామయ్య ప్రభుత్వం.. ము స్లిం జనాభా ఎక్కువగా ఉన్న రెండు జిల్లాల్లో అంగన్‌వాడీ టీచర్ పోస్టులకు దరఖాస్తు చేసు కునే వారికి ఉర్దూ భాష రావడం తప్పనిసరి చేసింది. దీంతో ఈ నిర్ణయాన్ని విపక్ష పార్టీ బీజేపీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం బుజ్జగింపు రాజకీయాలు చే స్తోందని ఆగ్రహం వ్యక్తం చేస్తోంది.

## ఉర్దు రావాల్సిందే

కర్ణాటకలో ముదిగెరె, చిక్కమగళూరు అనే రెండు జిల్లాలు ఉన్నాయి. ఈ జిల్లాల్లో ముస్లిం జనాభా 31.94 శాతంగా ఉంది. అయితే ఇటీవలే కర్ణాటక ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ రెండు జిల్లాల్లో అంగన్‌వాడీ టీచర్ల పోస్టుకు దరఖాస్తు చేసుకునేవారికి ఉర్దూ భాష తప్పనిసరిగా తెలియాలని ఉద్యోగ నోటిఫికేషన్‌లో పేర్కొంది. ఈ నిర్ణయంపై రాష్ట్రంలో వ్యతిరేకత వస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం.. రాష్ట్ర భాషా సమైక్యతను దెబ్బతీయాలని చూస్తోందని బీజేపీ ఆరోపిస్తోంది. బీజేపీ మాజీ ఎంపీ నలిన్ కుమార్‌తో సహా మరికొందరు పార్టీ నేతలు.. సిద్ధరామయ్య ప్రభుత్వం ముస్లిం బుజ్జగింపు రాజకీయాలు చేసేందుకు ప్రయత్నిస్తోందని విమర్శిస్తున్నారు. ఉర్దు తప్పనిసరి చేయడం వల్ల కన్నడ మాట్లాడేవాళ్లు తమ సొంత రాష్ట్రంలోనే ఉద్యోగ అవకాశాలు కోల్పోతారని ఆగ్రహం వ్యక్తం చేస్తోంది.

## కన్నడను దెబ్బతీసే ప్రయత్నం

కర్ణాటక రాజకీయాల్లో భాషాపరమైన సమస్య చాలాకాలంగా సున్నితమైన అంశంగా ఉంది. గతంలో హింది భాషను కూడా విధించాలని ప్రయత్నించినప్పుడు రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు వ్యక్తమయ్యాయి. అయితే ఇప్పుడు రెండు జిల్లాల్లో అంగన్‌వాడీ టీచర్ పోస్టుల కోసం ఉర్దు భాషను కూడా తప్పనిసరి చేయడంపై కూడా వివాదం చెలరేగుతోంది. ఈ నిర్ణయం రాష్ట్ర అధికార భాష అయిన కన్నడను దెబ్బతీసేలా ఉందనే ఆరోపణలు వస్తున్నాయి. కన్నడ కన్నా ఉర్దూ భాషకు ప్రాధాన్యం ఇవ్వడం ఏంటనే విమర్శలు సైతం వస్తున్నాయి.

# 30న బీజేపీ రుణమాఫీ సాధన దీక్ష

**జనపదం, బ్యూరో:** ఇందిరా పార్క్ ధర్నాచౌక్ వద్ద బీజేపీ ఈ నెల 30న రైతు రుణమాఫీ అమలు సాధన దీక్ష చేపట్టనుంది. ఇందిరా పార్క్ వద్ద చేయనున్న 24 గంటల దీక్షా స్థలిని బీజేపీ శాసన సభా పక్షనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి, గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, ఎన్. వి. సుభాష్, పార్టీ కార్యకర్తలు పరిశీలించారు. కాంగ్రెస్ పార్టీ వరంగల్‌లో ప్రకటించిన రైతు డిక్లరేషన్‌ను తుంగలో తొక్కిందని ఏలేటి మహేశ్వర్ రెడ్డి విమర్శించారు. రైతు రుణమాఫీపై ముఖ్యమంత్రి, మంత్రులు పొంతన లేని ప్రకటన చేస్తున్నారని ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి పూర్తిస్థాయిలో రుణమాఫీ జరిగిందంటే, మంత్రులు మరికొంత మందికి చేస్తామని చెప్తున్నారన్నారు. రైతు భరోసా ఊసే లేదు, వడ్లకు బోనస్ ఇస్తామని విస్మరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కౌలు రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం దగా చేసిందని దుయ్యబట్టారు. బీజేపీ చేసే పోరాటానికి రైతులు పెద్ద సంఖ్యలో మద్దతు తెలపాలని కోరారు.

# గోల్డ్ మెడల్ సాధించిన క్రీడాకారులకు ప్రోత్సాహకాలు

**జనపదం, సిటీబ్యూరో:** చెస్ ఒలింపియాడ్‌లో స్వర్ణపతకాలు సాధించిన తెలంగాణ క్రీడాకారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ.25 లక్షల చొప్పున పోత్సాహకాలను ప్రకటించారు. భారతదేశం తరపున తొలిసారి స్వర్ణపతకాలు సాధించిన క్రీడాకారులు అర్జున్, ద్రోణవల్లి హారిక జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. వారిని అభినందించిన సీఎం రూ.25 లక్షల చొప్పున నజరానా ప్రకటించారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, సీఎం సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనా రెడ్డి తదితరులు చదరంగ విజేతలను అభినందించారు. హంగేరి రాజధాని బుడాపెస్ట్‌లో ప్రతిష్ఠాత్మక 45వ చెస్ ఒలింపియాడ్ జరిగిన సంగతి తెలిసిందే. టైటిల్ కోసం 190కి పైగా దేశాలు పోటీ బరిలోకి దిగాయి. దేశ విదేశాల తరపున ప్రపంచ అగ్రశ్రేణి ప్లేయర్లు తలపడ్డారు. అయితే ఈ చెస్ ఒలింపియాడ్‌లో భారత పురుషుల, మహిళల జట్లు తొలిసారి స్వర్ణం నెగ్గి చరిత్ర సృష్టించాయి.





# నా వెనుకుండే కుట్ర చేశారు..

- కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్

**జనపదం, హైదరాబాద్ సిటీ :** లైంగిక వేధింపుల కేసులో అరెస్టు అయిన కొరియో గ్రాఫర్ జానీ మాస్టర్‌ను కస్టడీ విచారణను పోలీసులు మూడో రోజు కొనసాగింది. రెండుసార్లు బాధితురాల నుంచి స్టేట్ మెంట్ తీసుకున్న పోలీసులు ఆధారాలను రికార్డు చేశారు. అనారోగ్యంతో ఉండడంతో జానీ మాస్టర్‌కు నిన్న వైద్య పరీక్షలు నిర్వహించారు. బాధితురాలు సమర్పించిన ఆధారాలతో జానీ మాస్టర్‌ను విచారణ చేస్తున్నారు. అయితే ఢీ షో ద్వారా తనకి తానుగా ఆమె తనను పరిచయం చేసుకుందని, బాధితురాలు చేస్తున్న ఆరోపణలు నిరాధారమైనవని జానీ పోలీసులకు చెప్పినట్లు తెలుస్తోంది. మైనర్‌గా ఉన్నప్పుడు ఆమెపై లైంగిక దాడి చేయలేదని, ఆమె చెప్పేది అబద్ధమని ఆయన స్పష్టం చేసినట్లు సమాచారం. కొందరు నా ఎదుగుదల చూడలేకే కుట్ర చేశారని వాపోయారు. బాధితురాలికి ఉన్న టాలెంట్‌ను గుర్తించి అసిస్టెంట్ కొరియోగ్రాఫర్‌గా అవకాశం ఇచ్చానని, కానీ తనని పెళ్లి చేసుకోవాలని ఆమె మానసికంగా హింసించిందని విచారణలో తెలిపినట్లు సమాచారం. ఎన్నోసార్లు బెదిరించిందని, ఇబ్బంది పడలేక డైరెక్టర్ సుకుమార్‌కి చెప్పానని జానీ మాస్టర్ అన్నట్లు తెలుస్తోంది. సుకుమార్ ఆమెను పిలిచి మాట్లాడిన కూడా బాధితరాలిలో ఎలాంటి మార్పు రాలేదని జానీ పోలీసులకు వివరించినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. కావాలనే తనపై కుట్ర చేశారని, నా ఎదుగుదలను చూడలేక ఈ కేసులో ఇరికించారని జానీ మాస్టర్ విచారణ సందర్భంగా వాపోయారని సమాచారం.



# స్థానికంగానే దరఖాస్తు చేసుకోవాలి

- రేషన్, హెల్త్‌కార్డుల జారీకి త్వరలోనే ప్రత్యేక సమావేశాలు
- మంత్రులతో ముఖాముఖిలో 320 దరఖాస్తులు
- గాంధీభవన్ లో ముఖాముఖిలో మంత్రి ఉత్తమ్

**జనపదం, గాంధీ భవన్ :** రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే జారీ చేయనున్న రేషన్, హెల్త్‌కార్డుల కోసం ప్రజలు స్థానికంగానే దరఖాస్తు చేసుకోవాలని రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. కార్డుల జారీకి ప్రత్యేకంగా సమావేశాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. శుక్రవారం గాంధీభవన్ లో జరిగిన మంత్రులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్న ఆయన వివిధ సమస్యలతో వచ్చిన ప్రజలు, పార్టీ కార్యకర్తల నుంచి విజ్ఞప్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం ఎన్ని కోట్లయినా ఖర్చు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. వచ్చిన ఫిర్యాదుల్లో భూ సమస్యలు, 317 జీఓ బాధితులు, మల్లన్న సాగర్ ముంపు బాధితులు, సహారా కంపెనీ,డికేజెడ్ టెక్నాలజీ కంపెనీల బాధితులు, పెన్షన్, రేషన్ కార్డులకు సంబంధించిన అర్జీలు ఎక్కువగా ఉన్నాయన్నారు. మొత్తం 320 దరఖాస్తులు అందాయన్న మంత్రి వాటిని పరిష్కరించాలంటూ సంబంధిత శాఖాధికారులు, మంత్రులు, ఎమ్మెల్యేలకు సిఫారసు చేశానన్నారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, రోహిన్ రెడ్డి పాల్గొన్నారు.

# విమర్శిస్తే జైలుకే..!

- సర్కారుపై తప్పుడు ప్రచారం చేస్తే ఊరుకోం..
- సోషల్‌మీడియాపై సిటీ కమిషనర్ కన్నేసి ఉంచాలి
- రాజకీయ ప్రయోజనాల కోసం అమాయకులను రెచ్చగొడుతున్నరు
- నగరంలోని 28వేల అక్రమ కట్టడాలు కూల్చేస్తాం..
- సచివాలయంలో మీడియాతో మంత్రి పొన్నం ప్రభాకర్



**జనపదం, హైదరాబాద్ సిటీ :** ప్రజల సంక్షేమ కోసం అహర్నిషలు కృషి చేస్తున్న ప్రజాప్రభుత్వాన్ని విమర్శిస్తే జైలుకు పంపిస్తామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌హెచ్చరించారు. గత కొంతకాలంగా సామాజికమాద్యమాల్లో కొంతమంది అమాయక ప్రజలను రెచ్చగొట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా, శాంతిభద్రతలు లోపించే పోస్టులు పెట్టిస్తున్నారని ఆయన మండిపడ్డారు. సామాజిక మాద్యమాల్లో తప్పుడు ప్రచారం చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదన్న మంత్రి.. అలా పోస్టులు పెట్టే వారిని గుర్తించాలని నగర కమిషనర్‌ను ఆదేశిస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం సచివాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రస్తుతం హైదరాబాద్ లో 28వేల అక్రమ కట్టడాలు ఉన్నాయని, వాటన్నింటినీ కూల్చి తీరుతామని స్పష్టం చేశారు. ముఖ్యంగా మూసీ సుందరీకరణ జరగాలంటే ఆ పరివాహక ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు అక్కడ్నుంచి సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం రెచ్చగొడుతున్న నాయకుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వ సదుద్దేశ్యాన్ని గుర్తించి ఎలాంటి ఇబ్బందులు పడకుండా రావాల్సిన ప్రయోజనాల గురించి ఆలోచించాలన్నారు. ఓల్డ్ సిటీ కి మెట్రో తీసుకువస్తామన్న ఆయన అందుకు మూసి నదిని కనెక్టివిటీ చేయాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే మూసీలో పెరుగుతున్న వ్యర్థాలను ఎస్టీపీలతో శుభ్రం చేస్తామన్నారు. ఈ మేరకు ఔటర్ రింగ్ రోడ్డు పక్కన ఎస్టీపీ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నామని చెప్పారు. హైడ్రా కూల్చివేతలతో ఆశ్రయం కోల్పోయిన నిజమైన నిర్వాసితులకు పునరావాసం కింద డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వాలని నిర్ణయించామని, అందుకు కార్యాచరణ మొదలు పెట్టామన్నారు. అలాగే కూల్చివేతలతో ఉపాధి కోల్పోయిన వారికి మెప్మా ద్వారా ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. ముఖ్యంగా మూసీనది శుద్దీకరణకు రూ. 5,500 కోట్లతో ప్రణాళికలు సిద్ధమవుతున్నాయన్నారు. పదేళ్ల అధికారంలో ఉండి సర్పంచ్ లకు నిధులు కేటాయించని గత ప్రభుత్వం హైదరాబాద్ ప్రజలకు మణిహారంగా ఉన్న రింగ్ రోడ్డును రూ. 7300 కోట్లకు అమ్మేసిందన్నారు. అసెంబ్లీ నుండి కోటి ఉమెన్స్ కాలేజీ మీదుగా ఓల్డ్ సిటీ కి మెట్రో తీసుకురాలేదన్నారు. హైదరాబాద్ కు కృష్ణ గోదావరి, సింగూరు మంజీరా నుండి గతంలో తాము తెచ్చిన నీళ్లు తప్ప కొత్తగా ఒక్క టీఎంసీ నీళ్లయినా తెచ్చారా..? అని బీఆర్ఎస్ నేతలను ప్రశ్నించారు. హైదరాబాద్ కి గోదావరి, కృష్ణ జలాల ద్వారా లోటు నీళ్ల నుండి మిగులు నీళ్లను తీసుకొచ్చేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. బీఆర్ఎస్ పాలనలో హైదరాబాద్ లో జరిగిన అభివృద్ధిపై చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, కాంగ్రెస్ పాలనలో హైదరాబాద్‌ను విశ్వనగరంగా మార్చే ప్రణాళికలు సిద్ధమవుతున్నాయన్నారు.

# డిప్యూటీ సీఎం భట్టి ఇంట్లో చోరీ..

- ఖరగ్ పూర్ రైల్వే స్టేషన్ లో దొరికిన ఇద్దరు దొంగలు
- బంగారు, వెండి ఆభరణలతో పాటు రూ. 2.2 లక్షల నగదు స్వాధీనం



**జనపదం, హైదరాబాద్ సిటీ :** హైదరాబాద్ బంజారాహిల్స్ రోడ్డు నెంబర్ 14లోని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇంట్లో చోరీ జరిగింది. ఇంటి తాళం పగులగొట్టి, లోపలకు వెళ్లిన దొంగలు బంగారు, వెండి ఆభరణాలతో పాటు నగదు కూడా ఎత్తుకెళ్లారు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. అలాగే విదేశాల్లో ఉన్న భట్టి విక్రమార్కకు పోలీస్ ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు భట్టి నివాసానికి చేరుకుని సీసీ టీవీ ఫుటేజీలను పరిశీలించి బీహార్‌కు చెందిన దొంగలుగా గుర్తించారు. దీంతో దొంగలను పట్టుకునేందుకు పోలీసులు ముమ్మర గాలింపు చేపట్టారు. కాగా, పశ్చిమ బెంగాల్‌లోని ఖరగ్‌పూర్ రైల్వేస్టేషన్‌లో ఏడో నంబర్ ప్లాట్‌ఫాంపై జీఆర్పీ పోలీసుల తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించగా, వారిని అదుపులోకి తీసుకున్నారు. వారు బీహార్‌కు చెందిన రోషన్‌కుమార్ మండల్, ఉదయ్‌కుమార్ ఠాకూర్ అని, విచారణ సమయంలో తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నివాసంలో దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నారని ఖరగ్‌పూర్ జీఆర్పీ ఎస్పీ దేబశ్రీ సన్యాల్ వెల్లడించారు. నిందితుల నుంచి రూ. 2.2 లక్షల నగదు, 100 గ్రాముల బంగారు నాణెం, కొంత విదేశీ కరెన్సీ నోట్లు, పెద్ద మొత్తంలో బంగారు, వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకున్నామని బెంగాల్ పోలీసులు తెలిపారు. ఈ విషయంపై తెలంగాణ పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు వెల్లడించారు. విచారణ అనంతరం తెలంగాణలోని బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌ను సంప్రదించగా ఆ పోలీస్ స్టేషన్‌లో ఈ చోరీ ఘటనకు సంబంధించి నిందితుడు రోషన్ కుమార్ మండల్ పేరుతో కేసు నమోదైనట్లు గుర్తించారు. నిందితులను ఖరగ్‌పూర్ కోర్టులో హాజరుపరచనున్నారు.

# ‘హైడ్రా’తో డైవర్షన్ పాలిటిక్స్

- అధిష్టానానికి సంచుల అందించేందుకే డ్రామా
- కేసీఆర్‌ను మించిన అవినీతిని రేవంత్ ప్రభుత్వం చేస్తోంది
- ఉన్నఫలంగా పేదలను నిరాశ్రయులను చేయడం ఎంతవరకు న్యాయం
- మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ డీకే అరుణ



**జనపదం, హైదరాబాద్ :** కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి సంచులను సమకూర్చడమే హైడ్రా లక్ష్యమని మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ ఆరోపించారు. ప్రజల దృష్టి మరల్చడానికే రాష్ట్ర ప్రభుత్వం హైడ్రాను తెరపైకి తెచ్చిందని విమర్శించారు. ఇండ్ల కూల్చివేతతో ఉన్నఫలంగా పేదలను నిరాశ్రయులను చేయడం ఎంతవరకు న్యాయమని రేవంత్ రెడ్డి సర్కార్ పై బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, ఎంపీ డీకే అరుణ ధ్వజమెత్తారు. శుక్రవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకల్లో డీకే అరుణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ.. హైడ్రా పేరుతో ప్రజలను ప్రభుత్వం బెంబేలెత్తిస్తోందని ఆమె మండిపడ్డారు. హైడ్రా రాకతో హైదరాబాద్ అభివృద్ధి ప్రశ్నార్థకంగా మారిందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. హైదరాబాద్ రావాలంటేనే పెట్టుబడిదారులు భయపడాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చలేని దుస్థితిలో ఉన్న రేవంత్ ప్రభుత్వం హైడ్రాను ముందుకు తీసుకొచ్చి, ప్రజల దృష్టిని మళ్ళిస్తోందని ఆమె విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ దోపిడిని ప్రజలు గమనిస్తున్నారని ఆమె అన్నారు. అడ్డగోలుగా టెండర్లు కట్టబెట్టి ప్రాజెక్టులు కేటాయిస్తున్నారన్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ నేతలు మాట్లాడిన మాటలు మర్చిపోయారా అని ప్రశ్నించారు. వక్ఫ్‌యాక్ట్ 2024 సవరణ బిల్లుపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ రేపు హైదరాబాద్‌కు రాబోతుందన్నారు. తాజ్‌కృష్ణ హోటల్‌లో రేపు కమిటీని కలిసి వినతిపత్రాలు ఇవ్వవచ్చని చెప్పారు.

# ఏసీబీకి చిక్కిన ఆర్ అండ్ బీ ఈఈ

- అసిస్టెంట్ టెక్నికల్ అధికారి సైతం..
- ఎన్ఓసీ సర్టిపికెట్ కోసం రూ. 14 వేల డిమాండ్
- జనగామ జిల్లాలో కలకలం

**స్పాట్ వాయిస్, జనగామ:** ఏసీబీ దాడులలో ఇద్దరు అవినీతి అధికారులు పట్టుబడ్డారు. జనగామ కలెక్టరేట్ లోని ఈఈ చాంబర్ లో ఏసీబీ నిర్వహించిన దాడుల్లో ఆర్ అండ్ బీ ఈఈ హుస్సేన్, అసిస్టెంట్ టెక్నికల్ ఆఫీసర్ రవీందర్ రూ.14వేలు లంచం తీసుకుంటూ అధికారులకు రెడ్ హ్యాండెడ్ గా చిక్కారు. కలెక్టరేట్ లో ఏసీబీ నిర్వహించిన దాడులతో ఉద్యోగ వర్గాల్లో కలకలం రేపాయి. జనగామ జిల్లా కేంద్రంలోని లింగాల గణపురం బండ్ల గుడా గ్రామానికి చెందిన చిర్రా సత్యపాల్ రెడ్డి ఎక్స్ సర్వీస్ మ్యాన్. హెచ్ పీ బంక్ ఏర్పాటుకు ఎన్ఎసీ సర్టిఫికెట్ కోసం ఈఈ హుస్సేన్ ను సంప్రదించగా.. అతను 14000 రూపాయలు లంచం డిమాండ్ చేశాడు. దీంతో బాధితుడు సత్యపాల్ రెడ్డి ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. ఏసీబీ అధికారులు పక్కా ప్రణాళికతో ఈఈ హుస్సేన్, అసిస్టెంట్ టెక్నికల్ ఆఫీసర్ రవీందర్ లను బాధితుడి నుంచి లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఏసీబీ అధికారులు మాట్లాడుతూ ఎవరైనా లంచం అడిగితే వెంటనే మాకు సమాచారం అందించాలని కోరారు.





# తులం బంగారం ఎప్పుడిస్తరు..?

- కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీలో రచ్చ రచ్చ..
- మంత్రి కొండా సురేఖకు నిరసన సెగ
- లబ్ధిదారుల ప్లకార్డుల ప్రదర్శన

**జనపదం, సిద్దిపేట :** సిద్దిపేట జిల్లా చేర్యాల పట్టణ కేంద్రంలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖకు నిరసన సెగ తగిలింది. కల్యాణ లక్ష్మి పథకం కింద రూ.లక్షతో పాటు ఇస్తామన్న తులం బంగారం ఎప్పుడిస్తారని లబ్ధిదారుల ప్ల కార్డులతో నిరసన తెలిపారు. వివరాలిలా ఉన్నాయి. చేర్యాలలో లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్న సమయంలో బీఆర్ఎస్ నాయకులు తులం బంగారం ఎప్పుడిస్తరు అని నిరసన తెలిపారు. ఈ క్రమంలో కాంగ్రెస్, బీ ఆర్ఎస్ ఇరువర్గాల మధ్య ఘర్షణ నెలకొంది. బీఆర్ఎస్ కార్యకర్తల ప్లకార్డులకు వ్యతిరేకంగా కాంగ్రెస్ కార్యకర్తలు కుర్చీలు ప్రదర్శించారు. పోలీసులు రంగ ప్రవేశం చేసి ఇరువర్గాల నాయకులను చెదరగొట్టారు. కాంగ్రెస్ కార్యకర్తలకు పోలీసులకు మధ్య తోపులాట చోటు చేసుకుంది. ఇరువర్గాలకు మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే పల్లా సర్ది చెప్పడంతో గొడవ సద్దుమణిగింది.



# హైటెక్ సిటీలో హెచ్ సీఎల్ కొత్త క్యాంపస్

- త్వరలో ప్రారంభం
- 5 వేల మంది ఇంజినీర్లకు ఉద్యోగాల కల్పన
- ఓపెనింగ్ కు సీఎం రేవంత్ రెడ్డికి ఆహ్వానం

**జనపదం, బ్యూరో :** హైదరాబాద్ హైటెక్ సిటీలో హెచ్‌సీఎల్ త్వరలో కొత్త క్యాంపస్ ప్రారంభించనుంది. ఇందులో అదనంగా 5 వేల మంది ఇంజనీర్లకు ఉద్యోగాలను కల్పించనుంది. శుక్రవారం సచివాలయంలో హెచ్ సీఎల్ టెక్నాలజీస్ ఛైర్ పర్సన్ రోష్ని నాడార్ మల్హోత్రా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. కొత్త క్యాంపస్ ప్రారంభోత్సవానికి రావాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా ఎంచుకున్న విద్య, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలపై ప్రధానంగా చర్చించారు. విద్యార్థులకు మెరుగైన శిక్షణతో పాటు, విద్యా వనరులను విస్తరించేందుకు యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో హెచ్ సీఎల్ భాగస్వామ్యం ఉండాలని ముఖ్యమంత్రి తన ఆకాంక్షను వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది యువకులకు ప్రయోజనం చేకూర్చే నైపుణ్యాభివృద్ధికి హెచ్‌సీఎల్‌తో కలిసి పనిచేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే ఉపాధి అవకాశాల కల్పనకు హెచ్ సీఎల్ చేస్తున్న కృషిని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అభినందించారు. హెచ్‌సీఎల్‌కు రాష్ట్ర ప్రభుత్వం తగినంత సహకారం అందిస్తుందని అన్నారు. హెచ్ సీఎల్ వ్యూహాత్మక భాగస్వామ్యం యువతకు ఉద్యోగాలను కల్పించటంతో పాటు రాష్ట్ర ఆర్థిక వృద్ధికి దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు. రోష్ని నాడార్ మల్హోత్రా మాట్లాడుతూ.. రాష్ట్రంలో యువతకు నైపుణ్యాలను నేర్పించి సాధికారత కల్పించేందుకు చేపట్టే కార్యక్రమాల్లో తమ భాగస్వామ్యం తప్పకుండా ఉంటుందని అన్నారు. ఉపాధి అవకాశాలతో పాటు సాంకేతిక సామర్థ్యాలను హెచ్ సీఎల్ పెంపొందిస్తుందని ప్రకటించారు. తెలంగాణ ప్రభుత్వంతో తమ కంపెనీ భాగస్వామ్యం పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను నేర్పించి అభ్యాసకులకు సాధికారత కల్పిస్తుందని అన్నారు. ఔత్సాహిక సాంకేతిక నిపుణులను తయారు చేస్తుందని చెప్పారు. స్కిల్ యూనివర్సిటీతో పాటు హెచ్ సీఎల్ విద్యా కార్యక్రమాలను తెలంగాణలో ఉన్న ఇతర విశ్వవిద్యాలయాలకు విస్తరించే ప్రణాళికలు రూపొందిస్తామని, దీని వలన ఎక్కువ మంది లబ్ధి పొందుతారని ఆయన తెలిపారు.



# దాడి చేస్తే సహించేది లేదు..

- దామరవాయి ఫారెస్ట్ ఆఫీస్ సిబ్బందిపై దాడి
- నిందితులకు కఠిన శిక్షలు పడేలా చర్యలు చేపట్టాలి
- అధికారులకు మంత్రి కొండా సురేఖ అదేశాలు


**జనపదం, ములుగు :** విధి నిర్వహణలో ఉన్న అటవీ శాఖ సిబ్బందిపై దాడికి పాల్పడి తీవ్ర నేరానికి పాల్పడిన నిందితులకు కఠిన శిక్షలు పడేలా చర్యలు చేపట్టాలని ఉన్నతాధికారులకు మంత్రి సుఖ ఆదేశాలు జారీ చేశారు. శుక్రవా రం ములుగు జిల్లా తాడ్వాయి రేంజ్ లో ని దామరవాయి అటవీ కార్యాలయంలో అటవీశాఖ సిబ్బందిపై జరిగిన దాడి ఘటన పై కొండా సురేఖ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దాడి ఘటనను పీసీసీఎఫ్ డోబ్రియాల్.. మంత్రికి ఫోన్లో వివరించారు. గురువారం అర్ధరాత్రి దామరవాయి అటవీ ప్రాంతంలో అక్రమంగా చెట్లను తొలగించి, నేలను చదును చేస్తున్నారనే సమాచారంతో అక్కడికి వెళ్లిన ఎఫ్ఎస్ఓ వినోద్, ఎఫ్ బీఓలు శరత చంద్ర, సుమన్ జేసీబీని స్వాధీనం చేసుకుని అటవీ కార్యాలయానికి తరలించారన్నారు. ఈ నేపథ్యంలో జేసీబీని స్వాధీనం చేసుకునేందుకు అక్కడికి వచ్చిన నిందితులు అటవీ అధికారుల పై విచక్షణారహితంగా దాడి చేసి లైట్లను, జీపును ధ్వంసం చేసి జేసీబీని తీసుకుని పోయినట్లుగా మంత్రికి వివరించారు. దీంతో తీవ్ర గాయాలపాలై వరంగల్ లోని ఓ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న అటవీ అధికారులు వినోద్, శరత్ చంద్రతో ఫోన్లో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిని మంత్రి సురేఖ తెలుసుకున్నారు. అటవీ చట్టాలను అతిక్రమించి, అటవీ అధికారులపై దాడికి తెగబడి, తీవ్ర నేరానికి పాల్పడిన నిందితులకు కఠిన శిక్షలు పడేలా చర్యలు చేపట్టాలని ఉన్నతాధికారులకు మంత్రి కొండా సురేఖ ఆదేశాలు జారీ చేశారు.




# రెండు కాలేజీ బస్సులు ఢీ..

- ఓ బస్సు డ్రైవర్ మృతి
- ఇంజనీరింగ్ విద్యార్థులకు గాయాలు

**జనపదం, మెదక్ :** మెదక్ జిల్లా నర్సాపూర్ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. నర్సాపూర్ సమీపంలో ఎల్లమ్మ టెంపుల్ క్లాసిక్ గార్డెన్ వద్ద బీవీఐఆర్టీ కళాశాలకు చెందిన రెండు బస్సులు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఇవాళ తెల్లవారుజామున విద్యార్థులను పిక్అప్ చేసుకొని కళాశాలకు వెళ్తున్న క్రమంలో ఆదే కాలేజ్ కు చెందిన మరో బస్సు ఒకదానికొకటి ఢీకొన్నాయి. ఈ ఘటనలో ఇద్దరు డ్రైవర్లు తీవ్రంగా గాయపడ్డారు. డ్రైవర్లు బస్సుల్లో ఇరుక్కుపోవడంతో బయటకు తీయడానికి చాలాసేపు స్థానికులు శ్రమించాల్సి వచ్చింది. ఈ ప్రమాదంలో ఓ బస్సు డ్రైవర్ నాగరాజు (50) అక్కడికక్కడే చనిపోగా, 20 మందికి పైగా విద్యార్థులకు తీవ్రగాయాలయ్యాయి. బస్సులోని విద్యార్థులను స్థానికులు బయటకు తీసి, సంగారెడ్డి జిల్లా ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం జరగడంతో నర్సాపూర్ – సంగారెడ్డి మొయిన్ రోడ్డుపై భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. పోలీసులు ఘటనా స్థలికి చేరుకొని ట్రాఫిక్ క్లియర్ చేశారు. బస్సు డ్రైవర్ మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం సంగారెడ్డి హాస్పిటల్ తరలించారు. కాగా ఈ ఘటనపై కేసు నమోదు చేసి పోలీసులు విచారిస్తున్నారు.





## జీహెచ్ఎంసీ మళ్లీ ఆదేశాలు

**ఫ్లెక్సీలు, బ్యానర్లు, పోస్టర్లపై నిషేధం**

**జనపదం, హైదరాబాద్ సిటీ :** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరానికి సంబంధించి మరోసారి పాత ఉత్తర్వులను కొత్తగా జారీ చేశారు. హైదరాబాద్‌లో పోస్టర్లు, బ్యానర్లు, కటౌట్లపై జీహెచ్ఎంసీ నిషేధం విధించింది. ఈ మేరకు జీహెచ్ఎంసీ ఉత్తర్వులు జారీ చేసింది. వాల్ పోస్టర్లు, వాల్ రైటింగ్స్ పై కూడా జీహెచ్ఎంసీ నిషేధం విధిస్తూ నిర్ణయం తీసుకుంది. నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జీహెచ్ఎంసీ హెచ్చరికలు జారీ చేసింది.

## భట్టి ఇంట్లో చోరీ..



- డిప్యూటీ సీఎం విదేశీ పర్యటనలో ఉండగా ఘటన..
- విలువైన ఆభరణాలు, వస్తువుల అపహరణ..
- ఖరగ్‌పూర్‌లో ఇద్దరు దొంగల అరెస్ట్

**జనపదం, హైదరాబాద్ క్రైమ్:** రాష్ట్ర డిప్యూటీ సీఎంభట్టి విక్రమార్క మల్లు ఇంట్లో చోరీ జరిగింది. బంజారాహిల్స్ లోని ఆయన నివాసంలో చోరీకి పాల్పడిన దుండగులు పలు వస్తువులు ఎత్తికెళ్లినట్లు తెలిసింది. ఈ చోరీ కేసులో పశ్చిమ్‌బెంగాల్ పోలీసులు ఇద్దరిని అరెస్ట్ చేశారు. ఈ మేరకు ఖరగ్‌పూర్ జీఆర్పీ ఎస్పీ దేబశ్రీ సన్యాల్ వెల్లడించారు. ఖరగ్‌పూర్ రైల్వేస్టేషన్‌లో ఏడో నంబర్ ప్లాట్‌ఫాంపై జీఆర్పీ పోలీసుల తనిఖీలు నిర్వహించారు. అక్కడ అనుమానాస్పదంగా కనిపించిన రోషన్‌కుమార్ మండల్, ఉదయ్‌కుమార్ ఠాకూర్‌ను విచారించారు. వీరిద్దరూ భట్టి విక్రమార్క విదేశీ పర్యటనలో ఉండగా ఆయన ఇంట్లో చోరీకి పాల్పడిన నిందితులుగా గుర్తించారు. వారి నుంచి బంగారు, వెండి ఆభరణాలతో పాటు నగదు స్వాధీనం చేసుకున్నారు. నిందితులు బిహార్‌కు చెందిన వారని ఎస్పీ వెల్లడించారు. దీనిపై తెలంగాణ పోలీసులతో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపారు.





# రేపు తెలంగాణకు రాష్ట్రపతి రాక

**నల్సార్ స్నాతకోత్సవానికి హాజరుకానున్న ద్రౌపది ముర్ము**

**జనపదం, సిటీ బ్యూరో:** రాష్ట్రపతి పర్యటన ఖరారైంది. శనివారం ద్రౌపది ముర్ము హైదరాబాద్‌కు రానున్నారు. ఈ నేపథ్యంలో బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో పోలీస్, రెవెన్యూ, ఆర్ అండ్ బీ, వైద్య ఆరోగ్యశాఖ, అగ్నిమాపక, అటవీ, విద్యుత్, తదితర శాఖల ఏర్పాట్లపై కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సమీక్ష నిర్వహించారు. రోడ్లపై ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నం కాకుండా భద్రతా ఏర్పాట్లు, బందోబస్తును పర్యవేక్షించాలని పోలీసులకు సూచించారు. అనంతరం రాష్ట్రపతి నిలయంలో ఏర్పాటు చేసిన 8 రాష్ట్రాలకు సంబంధించిన స్టాళ్లను, 4 ఫుడ్ కోర్టులను, మీడియా సెంటర్‌ను, ఇతర స్టాళ్లను పరిశీలించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటన సందర్భంగా శనివారం నగరంలోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలుంటాయని అడిషనల్ సీపీ ట్రాఫిక్ విశ్వప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 28న ఉదయం 9 గంటల నుంచి బేగంపేట, హెచ్‌పీఎస్, పీఎన్‌టీ జంక్షన్, రసూల్‌పురా, సీటీవో ప్లాజా, టివోలి, కార్ఖానా, తిరుమలగిరి, లోతుకుంట, బొల్లారం రాష్ట్రపతి నిలయం ప్రాంతాల్లో ట్రాఫిక్ మళ్లింపులు ఉంటాయని తెలిపారు.

**నల్సార్ 21వ స్నాతకోత్సవం**

మేడ్చల్ జిల్లా శామీర్‌పేట పరిధిలోని నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయం 21వ స్నాతకోత్సవం 28న నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హాజరవుతున్నారు. గౌరవ అతిథిగా రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, నల్సార్ ఛాన్సలర్, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అలోక్ అరాధే, అలాగే సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నర్సింహులు వస్తున్నట్లు విశ్వవిద్యాలయ వీసీ క్రిష్ణదేవ రావ్ మీడియాకు వెల్లడించారు.

# మూసీ ప్రక్షాళన అత్యవసరం..

- **ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది..**
- **సుందరీకరణతో పర్యాటకం అభివృద్ధి..**
- **చారిత్రక కట్టడాలను కాపాడుకోవాలి..**
- **ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**
- **సీఐఐ తో రాష్ట్ర పర్యాటక శాఖ పలు ఒప్పందాలు..**

**జనపదం, హైదరాబాద్ సిటీ:** మూసీ పరివాహక ప్రాంతంలో చారిత్రాత్మక భవనాలను పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ సంస్కృతిని ప్రతిబింబించే కట్టడాల పరిరక్షణ కు ముందుకు రావాలని ఆయన పారిశ్రామికవేత్తలకు సూచించారు. రాష్ట్రంలో సంక్షేమంతో పాటు పర్యాటక రంగాన్ని కూడా ముందుకు తీసుకెళతామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ లోని పలు పురాతన మెట్ల బావుల పునరుద్ధరణ కోసం సీఐఐ తో రాష్ట్ర పర్యాటక శాఖ శుక్రవారం ఒప్పందం చేసుకుంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మూసీ ప్రక్షాళన కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు. గత ప్రభుత్వాల నిర్లక్ష్యంగా కారణంగా నగరంలోని అనేక చారిత్రక కట్టడాలు శిథిలావస్థకు చేరుకున్నాయని సీఎం అన్నారు. ప్రస్తుతం పాత అసెంబ్లీ భవనాన్ని పునరుద్దరిస్తున్నామని, త్వరలోనే అందులో శాసన మండలి ఏర్పాటు చేయనున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. ప్రస్తుతం శాసన మండలి ఉన్న జూబ్లీ హాల్ కు చారిత్రక ప్రాధాన్యత ఉందన్నారు. ప్రత్యేక టెక్నాలజీతో ఆ భవనాన్ని నిర్మించారని, భవిష్యత్తులో దాన్ని పరిరక్షించాల్సిన అవసరముందని సీఎం అభిప్రాయపడ్డారు. జూబ్లీహాల్ ను దత్తత తీసుకొని పరిరక్షించాలని ఆయన సీఐఐ కి సూచించారు.ఉస్మానియా ఆస్పత్రి భవనాన్ని పరిరక్షిస్తామని, ఇందుకోసం చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఉస్మానియా ఆస్పత్రిని గోషామహల్ స్టేడియానికి తరలిస్తున్నట్లు సీఎం వివరించారు. హైకోర్టు భవనాన్ని కూడా రక్షించాల్సిన అవసరముందని సీఎం అన్నారు. రాజేంద్రనగర్ లో హైకోర్టు నూతన భవనం నిర్మాణం కోసం 100 ఎకరాల స్థలాన్ని కేటాయించినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. హైదరాబాద్ సిటీ కాలేజ్ భవనంతో పాటు పురానాపూల్ బ్రిడ్జి వంటి చారిత్రక కట్టడాలను పరిరక్షించుకోవాల్సిన అవసరముందన్నారు. ఇప్పటికే చార్మినార్ పరిరక్షణ ప్రాజెక్ట్ కొనసాగుతోందన్నారు.

పురాతన బావులు దత్తత తీసుకున్న పారిశ్రామికవేత్తలు నగరంలో పురాతన మెట్ల బావు లను పునరుద్దరించి పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దడానికి పలువురు పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చారు.




**ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం తెలంగాణ దర్శిని..**

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ఉచితంగా రాష్ట్రంలో పర్యాటక, చారిత్రక ప్రాంతాలను సందర్శించే అవకాశం కల్పిస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఇందు కోసం తెలంగాణ దర్శిని కార్యక్రమాన్ని తీసుకువచ్చామని, దానికి సంబంధించిన జీవోను ఇప్పటికే జారీ చేశామన్నారు. చారిత్రక, పర్యాటక ప్రాంతాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడం కోసం తెలంగాణ దర్శిని తీసుకువచ్చినట్లు సీఎం వివరించారు. కార్యక్రమం లో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, టూరిజం ప్రిన్సిపల్ సెక్రటరీ వాణీప్రసాద్, సీఐఐ తెలంగాణ ఛైర్మన్ సాయి ప్రసాద్, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, ముఖ్యమంత్రి ఓఎస్డీ వేముల శ్రీనివాసులు పాల్గొన్నారు.




ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వారు ఒప్పంద పత్రాలు అందజేశారు. ఉస్మానియా యూనివర్సిటీలోని మహాలఖా మెట్ల బావి పునరుద్దరణకు ఇన్ఫోసిస్ సంస్థ ఒప్పందం చేసుకుంది. సాయి లైఫ్ సంస్థ మంచిరేవుల మెట్ల బావిని దత్తత తీసుకుంది. భారత్ బయోటెక్ సంస్థ సాలార్ జంగ్, అమ్మపల్లి బావులను పునరుద్దరించనున్నది. అడిక్‌మెట్ మెట్ల బావిని దొడ్ల డైరీ, ఫలక్ నుమా మెట్ల బావిని టీజీ ఆర్టీసీ, రెసిడెన్సీ మెట్ల బావిని కోఠి ఉమెన్స్ కాలేజీ పునరుద్దరించనున్నది.



# హైడ్రాకు సవాళ్లు...

- బృందానికి కొనసాగుతున్న నిరసన సెగలు
- కూల్చివేతలను అడ్డుకుంటున్న బాధితులు
- మూసీ సర్వేపై స్థానికుల ఆగ్రహం
- హైడ్రా అధికారుల ఘెరావ్.. ఒకరి ఆత్మహత్యాయత్నం
- కూల్చివేతలపై స్టే విధిం చాలంటూ హైకోర్టును ఆశ్ర యిస్తున్న బాధితులు
- పది రోజుల్లో 280 పిటిషన్లు దాఖలు
- పట్టాలుండి, పన్నులు చెల్లిస్తున్న నివాసాల కూల్చివే తలపై సర్కార్ దగ్గర నో ఆన్సర్..

**జనపదం, బ్యూరో**

హైడ్రా కూల్చివేతలపై స్టే విధించాలంటూ పిటిషన్లు రోజురోజుకు పెరుగుతున్నాయి. భారీ సంఖ్యలో బాధితులు హాజరవుతున్న నేపథ్యంలో అప్పటి వరకు ఆ విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందోననే ఆసక్తి నెలకొన్నది. మరోవైపు ఇప్పటికే పిటిషనర్లు ఆరోపిస్తున్నట్లు పట్టాలు ఉండి, పన్నులు చెల్లిస్తున్న నివాసాల కూల్చివేతలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించే అవకాశం ఉంది. ఏదేమైనా రోజు రోజుకు ముదురుతున్న హైడ్రా వివాదం రానున్న రోజుల్లో రాష్ట్ర రాజకీయాల్లో ఎలాంటి పరిణామాలకు దారితీస్తుందోననే ఉత్కంఠ నెలకొన్నది.

**హైడ్రాకు సవాళ్లు..**

నగరం, శివారు ప్రాంతాల్లోని చెరువులు, కుంటలు, ప్రభుత్వ స్థలాల్లో వెలిసిన కట్టడాల కూల్చివేతలు హైడ్రాకు సవాలుగా మారాయి. అక్రమ నిర్మాణాలు నేలమట్టం చేసేందుకు వెళ్తున్న హైడ్రా అధికారులను పలుచోట్ల బాధితులు అడ్డుకుంటుంటే.. ఇంకొన్ని చోట్ల ఆ సిబ్బందిపై దాడికి యత్నించడం చర్చనీయాంశంగా మారుతున్నది. మరోవైపు హైడ్రా చర్యలతో సర్వస్వం కోల్పోయిన నిర్వాసితులు ఆ అధికారుల ముందే ఆత్మహత్యాయత్నాలకు పాల్పడడం కలకలం రేపుతున్నది. హైడ్రా నుంచి తమ ఇళ్లను కాపాడుకునేందుకు బాధితులు అధికార పార్టీకి చెందిన స్థానిక ఎమ్మెల్యేలు, ఎంపీలు, సీనియర్ నాయకులను కలిసి వేడుకుంటున్నా ఫలితం దక్కడం లేదు. హైడ్రా నుంచి తమ నివాసాలు, వ్యాపార దుకాణాలు కాపాడుకునేందుకు ప్రభుత్వ పెద్దల ఇళ్ల చుట్టూ ప్రదక్షిణలు చేసి విసిగిపోయిన బాధితులు న్యాయస్థానంపైనే నమ్మకం పెట్టుకున్నారు. ఏళ్ల క్రితమే అక్కడ నివాసాలు ఏర్పర్చుకుని జీవితం వెల్లదీస్తున్న తాము క్రమం తప్పకుండా ఆస్తిపన్ను, విద్యుత్ బిల్లులు చెల్లిస్తున్నామని బాధితులు న్యాయస్థానానికి తమ గోడు వినిపించే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికే హైడ్రా ఇచ్చిన గడువుతో పలువురు ప్రముఖులు హైకోర్టును ఆశ్రయించి తమ తమ ఫాం హౌస్ లు కూల్చకుండా స్టే తెచ్చుకున్న నేపథ్యంలో సామాన్య, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన బాధితులూ హై కోర్టును ఆశ్రయిస్తున్నారు. ఈ మేరకు గడిచిన పది రోజుల్లోనే 280 మంది హైకోర్టులో పిటీషన్లు దాఖలు చేశారు. ఈ క్రమంలో ఏళ్ల నుంచి ప్రభుత్వానికి తాము చెల్లిస్తున్న ఆస్తి పన్ను, నీటి, విద్యుత్ బిల్లులను బాధితులు కోర్టుకు సమర్పిస్తున్నారు. దీంతో భారీగా దాఖలవుతున్న పిటీషన్లను చూసి హైకోర్టు సైతం కళ్లు తేలేసినట్లు సమాచారం. కుప్పలు తెప్పలుగా దాఖలవుతున్న పిటిషన్లతో విచారణలో జాప్యం జరుగుతున్నట్లు తెలుస్తున్నది. దీన్ని అదునుగా చేసుకుంటున్న హైడ్రా సామాన్య, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన బాధితులెవరూ కోర్టులను ఆశ్రయించకుండా దూకుడు పెంచింది.

**భగ్గుమంటున్న మూసీ బాధితులు..**

మూసీ ప్రక్షాళనలో భాగంగా ఆ పరివాహక ప్రాంతంలో ఉన్న ఇళ్లకు మార్కింగ్ చేస్తున్న హైడ్రా అధికారులకు అక్కడి స్థానికులు ఝలక్ ఇచ్చారు. మూసీ పరివాహక ప్రాంతాలలో ఉన్న ఆక్రమణలను తొలగించడానికి రంగంలోకి దిగిన రెవెన్యూ అధికారులు అక్కడ సర్వే నిర్వహించి తొలగించాల్సిన ఇళ్లకు మార్కింగ్ చేస్తున్న విషయం తెలిసిందే. ఈ మేరకు శుక్రవారం అక్కడికి వెళ్లిన అధికారులను బాధితులు అడ్డుకున్నారు. చైతన్యపురి వినాయక్ లో మూసీ సర్వేకు వచ్చిన అధికారులను అడ్డగించిన స్థానికులు తమ ఇళ్లకు అన్ని రకాల రిజిస్ట్రేషన్లు ఉన్నాయన్నారు. తాము నిర్మించుకున్నది అక్రమమే అయితే గతంలో అధికారులు ఎందుకు అనుమతి ఇచ్చారని నిలదీశారు. ఈ క్రమంలో ఒక యువకుడు ఏకంగా ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. తన ఇంటిని కూల్చితే ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించాడు. ఇటు లంగర్ హౌస్ పోలీస్ స్టేషన్ పరిధిలోనూ ఉద్రిక్తత చోటుచేసుకుంది. రింగ్‌రోడ్డు పిల్లర్ నంబరు 102 వద్ద ఆశ్రమ్‌నగర్ కాలనీవాసులు రోడ్డుపై బైఠాయించారు. మూసీ ప్రక్షాళన అధికారులు సర్వేలు చేసి మార్కింగ్ చేశారని, తమ ఇళ్లను అన్యాయంగా కూల్చేస్తున్నారని ఆందోళనకు దిగారు. సుమారు 100 మంది రోడ్డుపై బైఠాయించడంతో రాజేంద్రనగర్ నుంచి మెహదీపట్నం వైపు వెళ్లే వాహనాలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పోలీసులు అక్కడికి చేరుకున్నా ఆందోళనకారులను అదుపు చేయలేక చేతులెత్తేశారు. తమకు న్యాయం జరిగే వరకూ ఆందోళన విరమించబోమని ఆశ్రమ్‌నగర్ కాలనీవాసులు తేల్చిచెప్పారు. ప్రభుత్వం తమకు అన్యాయం చేస్తుందని ఆరోపించారు.



# పొంగులేటికి పొగ..

- **మొన్న ఐటీ.., నేడు ఈడీ..**
- **మహారాష్ట్ర, హర్యానా ఎన్నికలకు భారీగా ఫండింగ్..?**
- **జూబ్లీహిల్స్, హిమాయత్ సాగర్ లో పెద్దఎత్తున డబ్బులు..?**
- **కాంగ్రెస్ లో కలకలం**
- **16 టీమ్ లుగా.. 15 చోట్ల ఈడీ సోదాలు..**
- **ఇద్దరు మంత్రులే టార్గెట్..!**
- **అద్దంకి, టీపీసీసీ ఖండన..**



**జనపదం, హైదరాబాద్ :** తెలంగాణలో ఈడీ మరోసారి సోదాలు నిర్వహించడం కలకలం రేపుతోంది. శుక్రవారం ఉదయం హైదరాబాద్ నగరంలోని 15 ప్రాంతాల్లో శుక్రవారం ఉదయం నుంచి మెరుపు సోదాలు చేస్తోంది. అయితే, తెలంగాణకు చెందిన ఇద్దరు మంత్రులే లక్ష్యంగా ఈ దాడులు జరుగుతోన్నట్టు తెలుస్తోంది. కానీ, దీనికి సంబంధించి ఎటువంటి అధికారిక ప్రకటన ఇంకా వెలువడలేదు.

**పొంగులేటి ఇంట్లో...**

రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నివాసంలో ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం ఉదయం నుంచి జూబ్లీహిల్స్‌లోని ఆయన ఇంట్లో తనిఖీలు కొనసాగుతున్నాయి. అలాగే హిమాయత్‌సాగర్‌లోని పొంగులేటి ఫాంహౌస్, ఆయన కూతురు, బంధువుల ఇళ్లల్లో కూడా సోదాలు జరుగుతున్నాయి. ఢిల్లీ నుంచి వచ్చిన అధికారుల బృందాలు ఏకకాలంలో 15 చోట్ల సోదాలు నిర్వహిస్తున్నాయి. కస్టమ్స్ సుంకం ఎగవేత, మనీ లాండరింగ్ కేసుల నేపథ్యంలో ఈడీ దాడులు జరుగుతున్నట్లు తెలుస్తోంది. దీంతో పాటు షిరిడీ సాయి ఎలక్ట్రికల్స్, రాఘవా కన్ స్ట్రక్షన్స్ మధ్య సంబంధాలపై ఈడీ ఆరా తీస్తోంది. అలాగే యూరో ఎగ్జిమ్ బ్యాంక్ నుంచి తీసుకున్న ఫేక్ గ్యారెంటీలపై కూడా అధికారులు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నట్లు సమాచారం. ఇటీవల తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో కూడా ఈడీ అధికారులు పొంగులేటి నివాసంలో సోదాలు నిర్వహించారు. మళ్లీ ఇప్పుడు సోదాలు జరగడం రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశమవుతోంది.

**రాజధానిలో కలకలం..**

మరోసారి ఈడీ దాడులు కలకలం రేపుతున్నాయి. నగరంలోని 15 ప్రాంతాల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) శుక్రవారం ఉదయం సోదాలు నిర్వహించింది. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నివాసాలపై సోదాలు చేసినట్టు తెలుస్తోంది. గతంలో ఎన్నికల సమయంలో ఆయన నివాసంలో ఈడీ సోదాలు నిర్వహించిన విషయం తెలిసిందే. ఆయనతో పాటు మరో మంత్రి నివాసంలోనూ దాడులు చేసినట్టు సమాచారం. ఢిల్లీ నుంచి వచ్చిన ఈడీ అధికారులు.. హైదరాబాద్‌లో ఏకకాలంలో 15 చోట్ల తనిఖీలు చేస్తున్నారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత కొద్ది రోజులుగా దూకుడు తగ్గించిన ఈడీ.. మళ్లీ దాడులను షురూ చేసింది. రేవంత్ రెడ్డి క్యాబినెట్‌లోని ఇద్దరు మంత్రులను ఈడీ టార్గెట్ చేసినట్టు తెలుస్తోంది.

తమకు అందిన సమాచారం మేరకే ఈడీ దాడులు నిర్వహిస్తున్నట్లు సమాచారం. మనీలాండరింగ్, ఇతర విషయాల్లో సమాచారం అందడంతోనే ఈ సోదాలు నిర్వహిస్తున్నారని తెలియ వచ్చింది. అయితే ఎక్కడ? ఎవరి నివాసాలు? కార్యాలయాల్లో దాడులు నిర్వహిస్తున్నారన్నది మాత్రం గోప్యంగా ఉంచారు. ఓ మంత్రి, ఆయన బంధువు, అనుచరుల ఇళ్లలో సోదాలు జరుగుతున్నట్టు సమాాచారం. హిమాయత్ సాగర్ ఫామ్‌హౌస్, జూబ్లీహిల్స్, హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో ఈ తనిఖీలు నిర్వహిస్తున్న తెలుస్తోంది. ఆయన కుమార్తె, బంధువుల ఇళ్లలోనూ సోదాలు కొనసాగుతున్నాయి.

సోదాల సందర్భంగా ఎలాంటి ఘర్షణ, గొడవలు జరగకుండా సీఆర్‌పీఎఫ్ జవాన్లతో కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటుచేశారు. భారీ భద్రత నడుమ అధికారుల సోదాలు జరుగుతున్నాయి. అయితే, మంత్రి వ్యాపారాలపై ఈడీ ప్రధానంగా దృష్టి సారించినట్టు భోగట్టా. ఏకకాలంలో ఈడీ తనిఖీలు జరగడం కలకలం రేగుతోంది. అయితే, దీనికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సింది.

**మంత్రి ఇంటి నుంచి హవాలా**

ఇటీవల వాచీల స్మగ్లింగ్ కేసులో పొంగులేటి కొడుకు హర్షారెడ్డి నివాసంలో కస్టమ్స్ అధికారులు తనిఖీలు చేశారు. అయితే తాజాగా ఈడీ అధికారులు నుంచి కీలక సమాచారం వెలుగులోకి వచ్చింది. హర్షారెడ్డి క్రిప్టో, హవాలా మార్గంలో రూ.5 కోట్లు విలువ చేసే వాచ్‌లు కొన్నట్లు తేలింది. నవీన్ కుమార్ అనే వ్యక్తి ద్వారా రూ.100 కోట్లకు పైగా స్మగ్లింగ్ జరుగుతోందని బయటపడింది. ఈ ఏడాది ఫిబ్రవరి 5న చెన్నై ఎయిర్ పోర్ట్ లో కస్టమ్స్ అధికారులు రెండు అత్యంత ఖరీదైన వాచీలను స్వాధీనం చేసుకున్నారు. ఈ వాచీలను మహమ్మద్ ఫహెర్దీన్ ముబీన్ అనే వ్యక్తి హాంకాంగ్ నుంచి సింగపూర్ మీదుగా భారత్‌లోకి తీసుకొచ్చినట్లు ప్రాథమిక విచారణలో గుర్తించారు. దీంతో ఆ వాచీలను తీసుకువచ్చిన ముబీన్‌ను అరెస్టు చేసి విచారణ చేపట్టగా నవీన్ కుమార్ అనే వ్యక్తి కోసం తీసుకువచ్చినట్లు చెప్పాడు. నవీన్ కుమార్‌ను విచారించగా అతను పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కుమారుడు హర్షా రెడ్డి పేరు చెప్పాడు. హవాలా మార్గంలో ఈ వాచీలకు డబ్బులు చెల్లించినట్లు కస్టమ్స్ వర్గాలు చెబుతున్నాయి. ఈ క్రమంలోనే గతంలో కూడా ఈడీ అధికారులు సోదాలు నిర్వహించారు.

# చెప్పిందే.. చేశాం

**(మొదటిపేజీ తరువాయి)** జస్టిస్ పీసీ ఘోష్ ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి ఈఎన్సీ హరిరామ్‌ను 90కి పైగా ప్రశ్నలు అడిగారు. అలాగే ప్రాజెక్టు నిర్మాణ బిల్లుల చెల్లింపులకు ఏర్పాటు చేసిన కాళేశ్వరం కార్పొరేషన్ ఆర్థిక అంశాలపై సైతం కమిషన్ ఆరా తీసింది.విచారణలో పలు ప్రశ్నలకు సరైన సమాధానం, సంబంధిత డాక్యుమెంట్లు సమర్పించకపోవడంతో నేడు మరోసారి కమిషన్ ముందు హాజరుకావాలని జస్టిస్ ఘోష్ ఎండీ హరిరామ్‌ను ఆదేశించారు. దీనికి హరిరామ్ అంగీకరించారు. శుక్రవారం జరిగిన విచారణ తీరును పరిశీలిస్తే కమిషన్ ఎదుట హరిరామ్.. రాష్ట్ర మాజీ సీఎస్ ఎస్‌కే జోషి, ఈఎన్సీ మురళీధర్ పేర్లను ప్రస్తావించినట్లు తెలిసింది. కీలక హోదా, సాంకేతిక పరిజ్ఞానం ఉన్న అప్పటి అధికారుల ఆదేశాలకనుగూణంగా.. అప్పట్లో వారు చెప్పినట్టే నడుచుకున్నామని వివరణ ఇచ్చారు. ఇందులో ఇప్పటి వరకు కార్పొరేషన్ ద్వారా బ్యాంకులకు రూ. 29,737 కోట్ల వరకు తిరిగి చెల్లించినట్లు వివరణ ఇచ్చిన హరిరామ్.. బ్యాంకుల నుంచి తీసుకున్న డబ్బుల్లో రూ. 64వేల కోట్ల గుత్తేదారులకు చెల్లింపులు జరిగాయన్నారు. అదే సమయంలో కార్పొరేషన్ ఫైనాన్షియల్ స్టేట్‌మెంట్లను ప్రభుత్వానికి ఇచ్చామన్న హరిరామ్ దాన్ని శాసనసభలో పెట్టారా? లేదా? అనేది తనకు ఏమీ తెలియదని వివరించారు. అయితే మేడిగడ్డ బ్యారేజీ కుంగడానికి అసలు బాధ్యులు ఎవరని కమిషన్ హరిరామ్‌ను ప్రశ్నించింది. దీంతో ఆ బ్యారేజి గేట్ల ఆపరేషన్, నిర్వహణ సరిగ్గా లేకపోవడమే ప్రధాన కారణమని చెప్పినట్లు విశ్వసనీయంగా తెలిసింది. అదే సమయంలో 2017నాటి ఉన్నత స్థాయి కమిటీ మినట్స్ ను కాళేశ్వరం చీఫ్ ఇంజినీర్ ఫాలో కాలేదని హరిరామ్ కమిషన్ ముందు కుండబద్దలు కొట్టారు. మరోవైపు ఇప్పటికే కాళేశ్వరం కార్పొరేషన్ చీఫ్ అకౌంట్స్ అధికారులను ప్రశ్నించిన పీసీ ఘోష్ కమిషన్ వెంకట అప్పారావు, చీఫ్ అకౌంట్ ఆఫీసర్ పద్మావతి, డైరెక్టర్ ఆఫ్ వర్క్స్ అకౌంట్ చీఫ్ ఫణి భూషణ్ శర్మ ల నుంచి కీలక సమాచారం సేకరించింది. అలాగే గతంలో దాఖలు చేసిన అఫిడవిట్లు, అకౌంట్స్ అధికారుల వివరణలతో విచారణను ముమ్మరం చేసింది. నేడు విచారణ పూర్తి చేసి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నది.

Printed and Published Mallika. On behalf of Sri Krishna Vande Jagadgurum Publications, Published at Banjara Hills Road , Erramazill 6-3-562-14, Hyderabad - Telangana 500082. Printing at Colour Graphics, 2-6-652/12, Amberpet Musarambagh Road ,Hyderabad, 500013 Telangana. Editor Sramik (Responsible for selection of News under the PRB act )
Reg no APTEL / 2012/46581, Phone Number 9849290606, Email ID : janapadham0606@gmail.com